# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXIX | YEAR OF OUR LORD JESUS CHRIST, JUNE 2024 | NO. 07


## THE HOLY BIBLE

Please memorize this portion

సామెతలు 21:1-10

1. యెహోవా చేతిలో రాజు హృదయము నీటికాలు-వలవలెనున్నది. ఆయన చిత్తవృత్తి చొప్పున దాని త్రిప్పును.

2. ఒకడు తనకేర్పరచుకొనిన మార్గము ఎట్టిదైనను తన దృష్టికది న్యాయముగానే అగపడును యెహోవాయే హృదయములను పరిశీలన చేయువాడు.

3. నీతి న్యాయముల ననుసరించి నడుచుకొనుట బలుల నర్పించుటకంటె యెహోవాకు ఇష్టము.

4. అహంకార దృష్టియు గర్వ హృదయమును భక్తిహీనుల క్షేమమును పాపయుక్తములు.

5. శ్రద్ధగలవారి యోచనలు లాభకరములు తాలిమిలేక పనిచేయువానికి నష్టమే ప్రాప్తించును

6. అబద్ధములాడి ధనము సంపాదించుకొనుట ఊపిరితో సాటే, దానిని కోరువారు మరణమును కోరుకొందురు.

7. భక్తిహీనులు న్యాయము చేయనొల్లరు వారు చేయు బలాత్కారము వారిని కొట్టుకొనిపోవును.

8. దోష భరితుని మార్గము మిక్కిలి వంకరమార్గము పవిత్రుల కార్యము యథార్థము

9. గయ్యాళితో పెద్దయింట నుండుటకంటె మిద్దెమీద నొక మూలను నివసించుట మేలు

10. భక్తిహీనుని మనస్సు కీడుచేయ గోరును వాడు తన పొరుగువానికైనను దయ తలచడు.

# ప్రభువుకు మీరు కావాలి! THE LORD NEEDS YOU!

గౌరవనీయులైన ముఖ్య సంపాదకురాలు, రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి

ప్రతిధ్వనించుపిలుపు విస్తరించిన నా కుటుంబ సభ్యులందరికి శుభములు!

2024 మొదటి సగభాగమును అతి త్వరలో మనము పూర్తిచేసుకొనబోవుచున్నామన్న విషయమును నేను నమ్మలేకపోవుచున్నాను. సమయము చాలా వేగముగా పరుగెత్తుచున్నది. ఇందుకోసమే సమయమును సద్వినియోగము చేసుకొనుమని బైబిల్ సెలవిచ్చుచున్నట్లుగా నేను ఆలోచించున్నాను. సమయమును పోనియ్యక సద్వినియోగము చేసుకొనుము ( ఎఫెసీ.... 5 : 16). కాలము విషయమై యేసుక్రీస్తు కన్న మరి ఎవరును బాగుగా ఎరుగరు. సమయమును ఎప్పుడు రహస్యముగా ఉంచాలో మరియు ఈ లోకమునకు తన రాకలోని ఉద్ధేశమును ఎప్పుడు లోకమునకు తెలియజేయాలో ఆయన ఎరుగును.



మార్కు సువార్త 11వ అధ్యాయములో యేసుక్రీస్తు యెరూషలే-ములో ప్రవేశించటము అనేది ప్రాముఖ్యమైన సంఘటన. అప్పటివరకు, యేసుక్రీస్తు తాను క్రీస్తునని బహిరంగముగా ఒప్పుకొనలేదు. అయితే ఆయన గాడిదను ఎక్కి యెరూషలేములోనికి ప్రవేశించాడో, అప్పుడు ఆయన తాను క్రీస్తునని తనకు తాను బయలుపరచుకున్నాడు, ఈ విధముగా జెకర్యా 9 : 9 నందు ఉన్న లేఖనమును నెరవేర్చాడు.



ప్రతిధ్వనించు పిలుపు

## క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశమును !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*

REACHING NATIONS





యెహోవా మహిమ నిత్యముండునుగాక.
యెహోవా తన క్రియలను చూచి ఆనందించును గాక
( కీర్తనలు 104:31).

క్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా!

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క అత్యంత ఆశ్చర్యకరమైన నామములో మేము మీకు శుభములు తెలియజేయుచున్నాము!

మీకు తెలిసిన విధముగానే, మేము చేపాక్ (తమిళ్ మీడియమ్) సంతోషపురము (తమిళ్ మీడియమ్) మరియు వేలచెరి (హిందీ మీడియమ్, రెసిడెన్షియల్) అను మొదలగు స్థలములయందు మా నెహెమ్యా బైబిల్ కళాశాలలను (తమిళ్ మీడియమ్) 2024 జూన్ 03వ తేదిన తిరిగి ప్రారంభించడములో తీరికలేకుండ ఉన్నాము. 2024 జూన్ 01వ తేదిన కోర్సు పూర్తి చేసుకొన్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును నిర్వహించుచున్నాము. గ్రాడ్యుయేషన్ పొందబోవు విద్యార్థులు సంఘము ఎక్కడైతే లేదో ఆ స్థలములకు వెళ్లి నూతన మిషన్ పనులను ప్రారంభము చేస్తారు. దయచేసి దీనివిషయమై ప్రార్థన చేయుము.

మా హిందీ మీడియమ్ నెహెమ్యా బైబిల్ కళాశాలకు యమ్.డివ్ లేక యమ్.టి.హెచ్ అర్హతతో మేము లెక్షరర్లను అవసరత కలిగియున్నాము. అంతేకాకుండ మా హిందీ మీడియమ్ నెహెమ్యా బైబిల్ కళాశాలకొరకు విద్యార్థుల అవసరతను కలిగియున్నాము.

అంతేకాకుండ మా ఇంగ్లీషు మీడియమ్ క్రిస్టియన్ పాఠశాల, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు తగినంత విధ్యార్థులు కావాలి కాబట్టి దీని విషయమై ప్రార్థించుము. మంచి ఆత్మీయ నాయకులను తయారు చేయుటకు మరియు సువార్త అందని ప్రదేశములో సంఘములు స్థాపించుటకొరకు మేము ప్రయత్నించుచున్నాము. మేము మీ ప్రార్థన సహకారమును అక్కఱగా కలిగియున్నాము.

గత కొంతకాలముగ, ప్రభువు పని అభివృద్ధి చెందుచున్న కొలది, మేము కూడ ఒక రకమైన ఆత్మసంబంధమైన యుద్ధమును ఎదుర్కొనుచున్నాము. మా పనివారిలో అనేకులు లేక వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన వ్యాధులతో బాధించబడుచున్నారు కాబట్టి వారు వారి పరిచర్యల విషయమై ఏకాగ్రతను ఉంచుటలో ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారు.

దయచేసి మీ ప్రార్థనలు మరియు స్వేచ్ఛాపూర్వకమైన అర్పణల ద్వార మాకు సహాయము చేయుము. నిధులకొరతవలన మేము మా పనివారిలో అనేకులకు జీతమును మరియు మా సహకారమును పంపించలేకపోవుచున్నాము. మేము నిజముగా మా అక్కఱలకొరకై మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క కన్నులవైపు చూచుచున్నాము.

మేము మీ కొరకు ప్రార్థించుచున్నాము.

క్రీస్తుయేసునందు మీ సేవకులు

పాస్టర్. అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

(+91) 98412 71858 / 98410 71858, E.mail : sam@echoofhiscall.org

### మా మిషన్ విధానము


ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.
HON. MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.
GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.
ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)
EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858
E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in
WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com
YOUTUBE CHANNEL
Echo of His Call

వారు ఆ గాడిదపిల్లను యేసునొద్దకు తోలుకొని వచ్చి, తమ బట్టలు దానిపై వేయగా ఆయన దానిమీద కూర్చుండెను. అనేకులు తమ బట్టలను దారి పొడుగునను పరచిరి, కొందరు తాము పొలములలో నరికిన కొమ్మలను పరచిరి.

(మార్కు 11 : 7-8).



*Hosanna in the highest!*

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ YouTube Ministry ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

## దయచేసి గమనించండి: ప్రతిధ్వనించుపిలుపు చదువరులు

మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ 5 నిమిషముల వర్తమానములను తెల్లవారుజామున 2 గంటలనుండి తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ప్రతిదినము ప్రసారము చేయుచున్నాము. వర్తమానములను చూడటము ద్వార మీరు దేవుని కృపను పొందుకొనగలరు.


అంతేకాకుండ, నా మొబైల్ నంబర్స్‌ను మీమొబైల్ ఫోన్స్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్

తనకు ఏమి సంభవింపబోవుచున్నదో యేసుక్రీస్తుకు బాగా తెలుసు, అయినప్పటికి ఆయన ఇదే సరియైన సమయమని ఈ ప్రయాణమును చేశాడు. కేరింతలు, పాటలు పాడటము మరియు స్తుతులు వినిన యేసుక్రీస్తు కొన్ని రోజులలో, తాను అవమాన-పరచబడతానని, వస్త్రహీనుడిగా చేయబడతానని, ముఖముమీద ఉమ్మి వేయబడుతుందని, కొరడా దెబ్బలు తింటానని మరియు సిలువవేయబడతానని కూడ ఎరిగినవాడు. సిలువమీద తన మరణము రాబోవు తరములకు ఆశీర్వాదకరముగా ఉంటుందని ఆయన ఎరుగును. ఆయన విరుగగొట్టబడుట వలన మానవ-జాతికి విడుదల అనుగ్రహించబడుతుంది.

మార్కు సువార్త 11వ అధ్యాయము చదువుచున్నప్పుడు, మూడు ప్రాముఖ్యమైన పదములను నేను గ్రహించాను.

ఆయన వారితో- మీయెదుటనున్న గ్రామమునకు వెళ్లుడి. అందులో మీరు ప్రవేశింపగానే కట్టబడియున్న యొక గాడిద పిల్ల కనబడును, దానిమీద ఏ మనుష్యుడును ఎప్పుడును కూర్చుండలేదు, దానిని విప్పి, తోలుకొని రండి ( మార్కు 11 : 2).


Disciples found a colt tied!

1. కనబడును!
2. విప్పి!
3. తోలుకొనిరండి!

## 1. కనబడును!

గాడిదను వెదకి తీసుకొనివచ్చుటకు యేసు-క్రీస్తు తన శిష్యులలో ఇద్దరిని పంపించాడు. గాడిద సమాధానమునకు గుర్తు, ఐగుప్తు నుండి సొలొమోను పరిచయము చేసిన గుఱ్ఱములు యుద్ధమునకు గుర్తు. అయితే ఈ గాడిద ఆ విధమైనది కాదు. గాడిద వినయమునకు గుర్తు కూడ మరియు అధిక బరువును మోయు జంతువుగా ఉన్నది. చాలా ఆకర్షితమైనది కాకపోయినప్పటికి యూదులచేత వారి పొలములలో మరియు మిల్లులలో అధికముగా ఉపయోగించబడ్డాయి.

యేసుక్రీస్తు శిష్యులకు ఇచ్చిన ఆజ్ఞ ఏమనగా వెళ్లి గాడిదను కనుగొనుము.

దేవుడు ఇంకను గాడిదలను ( మీరు మరియు నేను) కనుగొను వ్యాపారములో ఉన్నాడు. ఆయన ఇంకను తనను, తన మాటను మరియు ఉద్దేశమును మోసికొను పోవు వ్యక్తిని వెదకుచున్నాడు. ఆయన సమయము, ఇష్టము మరియు యజమానిచేత వాడబడుటకు అందుబాటులో ఉన్న వ్యక్తి కొరకు ఆసక్తితో ఎదురుచూచు చున్నాడు. ఆయన తీరికలేని మానవ వనరుల మేనేజర్‌గా ఉన్నాడు.

అయితే శిష్యులు గాడిదను కనుగొనుటకు వెళ్లినప్పుడు, వారు గాడిదను కనుగొన్నారు.

- తలవాకిట కట్టబడియున్న గాడిద
- రెండు దారులు కలిసే చోటు ( క్రాస్ రోడ్లవద్ద)

2024వ సంవత్సరములో నివసించుచున్న మనము తీరికలేకుండ కట్టబడ్డాము - ఎందుకు బైబిల్ అధ్యయమునకు రాలేదు? పాస్టర్, నేను పనితో కట్టబడ్డాను. నేను గత ఆదివారము నిన్ను సంఘములో చూడలేదు. క్షమించండి పాస్టర్, నా వ్యక్తిగత పని లేక కుటుంబ నిబద్ధతలవలన కట్టబడియుంటిని. ఆరాధన ప్రాక్టీస్‌కు మీరు ఎందుకు రాలేదు? క్షమించండి పాస్టర్, నేను నా కోర్సు పనితో కట్టబడియుంటిని. దయచేసి నన్ను తప్పుగా అర్థము చేసుకొనవద్దు, ఇవన్నియు కూడ ప్రాముఖ్యమైనవే. అయితే సాతాను మనలను ఏ విధముగా తీరికలేకుండ ఉంచినది అను విషయమును మనము గ్రహించాలి, పనితో, కుటుంబములతో, సంబంధములు, విద్య మరియు ధనమును సంపా-దించుకోవడము అను మొదలగువాటితో మనము కట్టబడియున్నాము.


ఎక్కువ సంపాదిస్తే ఎక్కువ పొదుపు చేయవచ్చని ప్రజలు అనుకుంటారు. లేదు, ఇది ఖచ్చితముగా అవివేకము, ఎక్కువ ధనమును మనము సంపాదిస్తే, ఖర్చులు కూడ ఎక్కువగా ఉంటాయి. ప్రజలు కొన్నిసార్లు వస్తువులను కొంటారు మరియు లోన్లు కట్టడానికి ఎక్కువ గంటలు పనిచేస్తారు, కాబట్టి వారు కొన్న వస్తువులను ఆనందించుటకు వారికి సమయము ఉండదు.

తనను మోసికొనిపోవు ప్రజలను కనుగొను ప్రక్రియలో దేవుడు ఎంతో ఆసక్తిగా ఉన్నాడు, అయితే ఆయన ఏమి చూస్తున్నాడంటే ప్రజలు ద్వారమునకు కట్టబడియుండుట - పని అను ద్వారము, ఇల్లులు కట్టు ద్వారము, వారి స్వంత సామ్రాజ్యములను నిర్మించుట, వారి సరిహద్దులను విస్తరించుకోవడము.

బిజీ అనే పదము దేనికి నిలువబడుతుందో అనగా దాని అర్థము ఏమిటో మీకు తెలుసా? సాతాను కాడిక్రింద ఉండుట. అపవాది మనలను నిరంతరము తీరిక లేకుండ చేస్తున్నాడు కాబట్టి మనకు ప్రార్థించు-టకు, బైబిల్ చదువుటకు, ఉపవాసముండుటకు, ధ్యానించుటకు, సహవాసమునకు మరియు సంఘముగా కూడుకోవడానికి సమయము లేదు.

**B** → **Being**
**U** → **Under the**
**S** → **Satan's**
**Y** → **Yoke.**

సాతాను యొక్క కాడి క్రింద తీరిక లేకుండ ఉండుట నుండి విడుదల పొందుటకు దేవుడు మనకు సహాయము చేయును గాక.


Jesus Christ cares for you!

సాతాను కాడి భారీ మరియు భారమైనది, రక్షకుని కాడి క్రిందికి రమ్ము ఆయన కాడి తేలికయైనది మరియు సుళువైనది (మత్తయి 11 : 28-30).

మనము రక్షకుని కాడిక్రింద లేకుంటే, మనము సాతాను కాడి క్రింద ఉంటాము. మనము సాతాను కాడి క్రింద ఉన్నప్పుడు, మన కుటుంబము కొరకు, దేవునితో మనము వ్యక్తిగత సంబంధము కలిగియుండుటకు, మన సంఘ నిబద్ధతలకు మనకు సమయము ఉండదు. మనము పూర్తిగా దేవుని చిత్తమునకు బయట ఉంటాము లేక దేవుని ఉద్దేశము బయట ఉంటాము. నిర్ణయము తీసుకొనుటకు ఇది సమయము.

మీరే క్రాస్‌రోడ్లవద్ద, గందరగోళములో మరియు దిక్కుతోచని స్థితిలో ఉన్నారేమో. మీరు అన్ని దిక్కులకు ఆకర్షించబడుచు, నిర్ణయము తీసుకొనుటకు సామర్థ్యము లేకుండ ఉన్నారేమో. మన బాధలు, చింతలు, ఓటములు, శాపములు మరియు శిక్షలు అను మొదలగువాటిని తీసివేయుటకు మనకొరకు సిలువలో చనిపోయిన యేసుక్రీస్తు చేతికి మిమ్ములను మీరు అప్పగించుకొనుము. ఆయన మన మార్గములను సరాళము చేసి బాగుచేస్తాడు.

లేకపోతే మీరు ఈ విధముగా చెప్పవచ్చును, నేను నా బాల్యము నుండి ప్రభువును సేవించాను. నాకు ఏమి సంభవించినదో చూడుము, నేను దీనికి పాత్రుడను కాను అని తెలుసా. నేను దేవుని దగ్గరకు రావడానికి కోరుకొనడము లేదు, బదులుగా నేను ఆయనకు దూరముగా ఉందును ఆయన దగ్గరకు వచ్చి గాయపరచబడటము కంటే ఆయనకు దూరముగా ఉండుటయే మేలు. మనకు దేవుడు మరియు లోకము రెండు కావాలి. నేను దూరమునుండి ఆయనను వెంబడించుటకు ప్రాధాన్యతను ఇస్తాను.

### దూరమునుండి!

యేసుక్రీస్తును దూరమునుండి వెనుక వెంబడించిన ఒక మనుష్యుని గురించి బైబిల్ వివరిస్తుంది మరియు తత్ఫలితముగా జరిగిన సంఘటనలను బైబిల్ వివరిస్తుంది. యేసుక్రీస్తును దూరమునుండి వెంబడించుట అనేది ప్రమాదకరమైన కార్యము. మీరు అతి త్వరలో మీకుగా మీరు కనుగొందురు లేక మీరు ఇప్పటికే విశ్వాసమునుండి తొలగిపోయి ఇప్పటికే దేవుని నుండి దూరమైన మార్గములో నడుచుచున్నారు. దూరమునుండి యేసుక్రీస్తును ఎవరు వెంబడించారో మీరు ఊహించగలరా? పేతురు! - పేతురు ఆయనను దూరమునుండి వెంబడించుచుండెను.... (మత్తయి 26 : 58).



*Peter followed him at a distance*

దూరమునుండి వెంబడించుట అనేది విఫలమగుటకు సిద్ధపడుట. మీరు యేసుక్రీస్తును దూరమునుండి వెంబడించుచు ఉన్నట్లయితే, మీరు ఒక నిర్ణయము తీసుకొనవలయును ఏలయనగా మీరు రెండు మార్గములు కలిసే చోట ఉన్నారు. నేను నీ కొరకు కనిపెట్టుచున్నాను అని యేసుక్రీస్తు సెలవిచ్చుచున్నాడు.

మీరు ఎక్కడికి వెళ్లిన ఆయన మిమ్ములను కనుగొనును!

## 2. దానిని విడిపించుము!



గాడిదను కనుగొనడానికి శిష్యులు వెళ్లినప్పుడు, వారు దానిని రెండు దారులు కలిసే చోట అది నిలువబడియుండుట చూచిరి అయితే అది కట్టబడియుండెను.

మన దేవుడు సాత్వికుడు, ఆయన ఎవనిమీదను తనను తాను ఎప్పటికిని బలవంతముచేసుకొనడు. మనమీద ఆయన ప్రేమ అధికమైనది అది తప్పిపోయిన కుమారుడి కొరకు ఎదురుచూచిన తండ్రి ప్రేమ వంటిది, ఆ కుమారుడి కొరకు ప్రతిరోజు తిరిగి రావాలని ఎదురుచూశాడు. అది మన పరలోకపు తండ్రి ప్రేమ! ఆయన మీ కొరకు ఇంకను ఎదురుచూచుచున్నాడు.

ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా, దేవుడు మిమ్ములను విడిపించాలని కోరుకొనుచున్నాడు! మీరు దేనితో కట్టబడియున్నారు?

మనలో కొందరు విప్పబడుటకు కోరుకొనడము లేదు ఏలయనగా మన మనస్సులు మరియు హృదయములు ఒకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి. మనము సెలవిచ్చునదేమనగా, ప్రభువా, మీ చిత్తము నెరవేరబడునుగాక, అయితే తరువాత మనము సెలవిచ్చునదేమనగా, ప్రభువా, నా హృదయ వాంఛలను నెరవేర్చుము. మన క్రైస్తవ నడకలో మనలను వెనుకంజలో ఉంచుచున్నది ఈ వ్యతిరేకతలే. ఆయన మనకొరకు ఏమైతే సిద్ధపరచారో దానివైపునకు మనము ముందుకు సాగాలని దేవుడు కోరుకొనుచున్నాడు, అయితే మనము మన స్వంత కోరికలతో వెనుకకు పట్టబడియున్నాము.

...... తరువాయి భాగము 6వ పేజిలో

**రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు**
**నెహెమ్యా బైబిల్ కళాశాల, చెన్నై**

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

**మీడియమ్: హింది**

అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తింపబడినది

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

సర్టిఫికేట్ ఇన్ మినిస్ట్రీ : **ఒక సంవత్సరము**
**డిప్లమో ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

**Contact : The Chairman, Nehemiah Bible College.**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2024 నుండి జూలై 18 2024 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూన్ 19. 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక పరిచర్యకు మా సమర్పణ పట్ల ఆయన ఆశీర్వాదములనుబట్టి.

జూన్ 20. రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కొరకు విధ్యార్థులను సంప్రదించుటలోని మా ప్రయత్నములయందు ఆశీర్వాదములనుబట్టి

జూన్ 21. 2024 జూన్ 01వ తేది నిర్వహించబడిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల గ్రాడ్యుయేషన్ కార్యక్రమము ఆశ్చర్యకరమైన మార్గములో జరుగునట్లు ఆశీర్వదించినందుకు.

జూన్ 22. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల సఫలవంత-ముగా 2023-2024వ సంవత్సరమును పూర్తిచేసుకోవడానికి ఆశీర్వదించినందుకు.

జూన్ 23. మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ వర్తమానములు తమిళ్, తెలుగు, ఇంగ్లీషు మరియు హిందీ బాషలలో ఆశీర్వదించినందుకు.

జూన్ 24. మా ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములచేత నిర్వహించబడిన విరామ బైబిల్ పాఠశాలను ఆశీర్వదించినందుకు

జూన్ 25. ఆయన యొక్క కనికరముతో కూడిన ఆలింగనము మా ప్రార్థన భాగస్వాములు, సబ్స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాసభాగ-స్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబ సభ్యులు.

జూన్ 26. యౌవన మరియు పిల్లల కేర్ పరిచర్య కొరకు గ్లోబల్ విజన్ ప్రత్యేకముగా ప్రతిరోజు రాత్రి 10 గంటలకు ప్రపంచవ్యాప్తముగా యౌవన మరియు పిల్లల కొరకు ప్రార్థించుటలో ఆయన ఆశీర్వాదములనుబట్టి

జూన్ 27. ఇంతవరకు సంస్థను నడిపించుటలో మా ప్రయత్నములను ఫలవంతము చేసినందుకు.

జూన్ 28. మా క్షేమమును కోరు వారి యొక్క ఆర్థిక సహకారము మరియు ప్రార్థనను బట్టి

జూన్ 29. 2024 మే 13వ తేదిన నిర్వహించబడిన మా నెహెమ్యా బైబిల్ కళాశాల పాత విద్యార్థుల ఉత్సవమును ఆయన ఆశీర్వదించి-నందుకు.

జూన్ 30. మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు.

జూలై 01. మా ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక పరిచర్యకు సమర్పణతో సహకరించు ఉపసంపాదకులతో మా పరిచర్యను ఆశీర్వదించి-నందుకు.

జూలై 02. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాల మరియు బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులమీద ఆయన ఆశీర్వాదములను బట్టి

జూలై 03. మా ప్రతిధ్వనించుపిలుపు ఉద్యోగస్థులు మరియు వారి కుటుంబ సభ్యుల కాపుదలను బట్టి

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

జూలై 04. మా ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలకు అత్యంత సమర్పణ కలిగిన పనివారిని దేవుడు తీసుకొనివచ్చులాగున

జూలై 05. ప్రపంచమంతట నిర్వహించిన విరామ బైబిల్ పాఠశాల తరగతుల ద్వార రక్షింపబడిన పిల్లలు మరియు యౌవనుల కొరకు

జూలై 06. 2024- 2025 అకాడమిక్ సంవత్సరమునకు గాను మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలల కొరకు అర్హత కలిగిన విద్యార్థుల ప్రవేశము

జూలై 07. 2024- 2025 అకాడమిక్ సంవత్సరమునకు గాను మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల కొరకు నూతన విద్యార్థుల ప్రవేశము కొరకు

జూలై 08. మారుమూల ప్రాంతములలో సువార్త అందని ప్రజలకు సువార్త ప్రకటించుచున్న మిషనరీల కాపుదల కొరకు

జూలై 09. మా కార్యాలయ సిబ్బంది మరియు ముద్రణాయంత్ర సిబ్బంది యొక్క మంచి ఆరోగ్యము కొరకు.

జూలై 10. దేవుడు ఈ నెలలోని మా అక్కఱలను తీర్చునట్లు

జూలై 11. అణగద్రొక్కబడిన ప్రజల ఆర్థిక మెరుగుదల కొరకు

జూలై 12. దేవునికి భయపడు నాయకులతో అన్ని దేశాలను ఆయన ఆశీర్వదించునట్లు

జూలై 13. భారతదేశములోని సువార్త అందని ప్రదేశములకు వెళ్లి సువార్త ప్రకటించుటలో దేవుడు మమ్ములను బలపరచినందుకు.

జూలై 14. ప్రపంచమంతట సమాధానము నిలిచియుండుటకు

జూలై 15. మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయుటలో సఫలత విషయమై


జూలై 16. మన పరిచర్యల విస్తరణ మరియు ప్రపంచవ్యాప్తముగా సువార్త ప్రకటన కొరకు

జూలై 17. మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడునట్లు

జూలై 18. ప్రపంచమంతట ఉన్న మిషనరీ పనివారి దైవిక కాపుదల కొరకు.

4వ పేజి తరువాయి భాగము

మీరు దేవుని సేవించాలని మరియు ఆయన దృష్టిలో సంతోషకరమైన జీవితము జీవించాలని కోరుకొనుచున్నారు, అయితే మీరు కట్టబడ్డారు, కదలుటకు వీలులేని విధముగా ఉన్నారు. విరిగిన



God knows your tears!

మనస్సు, నలుగగొట్టబడిన భావనలు, దేవునికి మాత్రమే మీ హృదయము తెలుసు. ప్రజలు మీ చిరునవ్వును మాత్రమే చూస్తారు, రాత్రివేళ కలుగు చీకటియందు మీరు కార్చు కన్నీళ్లను ఎవరు ఎరుగరు.

మిమ్మల్ని బంధించిన అవరోధములనుండి మరియు మీ అభివృద్ధికి ఆటంకములు కలుగజేయు చిక్కులనుండి దేవుడు మిమ్ములను విడిపించాలని కోరుకొనుచున్నాడు. యేసువైపునకు తిరుగుము, ఆయన బంధకములనుండి ప్రతి వ్యక్తిని చురుకుగా విడిపించు-చున్నాడు. ఇది మీ సమయము, మిమ్ములను బంధించిన బంధకములనుండి విడుదల పొందుటకు ప్రభువుకు ప్రార్థించుము. స్వాతంత్ర్యమును మరియు పురోగతిని వెదకుము, మీ ప్రయాణమును అడ్డుకుంటున్న చక్రములనుండి విడుదల పొందుటకు వాటిని విరుగ-గొట్టుము.

## బాలాము మరియు బాలాకు!

సంఖ్యాకాండము 22వ అధ్యాయము ప్రవక్తయైన బాలాము కథను తెలియజేస్తుంది. బైబిల్ సెలవిచ్చునదేమనగా అతడు శపించుటకు మరియు దీవించుటకు అధికారమును కలిగియున్నాడు, కాబట్టి రాజైన మోయాబు ఇశ్రాయేలీయులను మూడు సార్లు శపించుటకు కోరుకున్నాడు. మొదటినుండి, అది దేవుని చిత్తము కాదని అతడు ఎరుగును. ఏది ఏమైనా, అతడు



King of Moab requested Balaam to curse the Israelites.


రెండు దారుల వద్ద కట్టబడిన గాడిదవంటివాడు-ధనముతో, కీర్తి, ఆస్తిపాస్తులు, అధికారము, ప్రభావము మరియు శ్రద్ధ అను మొదలగువాటితో కట్టబడ్డాడు. దేవుడు ఏమి కోరుకొనుచున్నాడు మరియు అతడు ఏమి కోరుకొనుచున్నాడు అను వాటి మధ్య నలిగిపోయాడు.

ప్రియమైన స్నేహితులారా, మీరు బాలాము-వలె రెండు దారుల వద్ద నిరంతరము ఉండునట్లయితే, అది సంతోషకరమైన స్వారీగా ఉండదు. అతనికి వ్యతిరేకముగా ఒక శత్రువుగా ప్రభువు దూత మార్గమందు నిలిచియున్నాడు.

దేవుడు అతనికి వ్యతిరేకముగా మార్గమందు నిలిచియుండెను. మీరు ఈ రోజు మీ మార్గములను మార్చుకొనకపోతే, ఆయన మీకు వ్యతిరేకముగా ఖడ్గముతో నిలుచును.

దేవుడు మిమ్ములను కట్లనుండి విడిపించాలని కోరుకొనుచున్నాడు, అయితే మీరు కట్లనుండి విడుదల పొందుటకు ఇష్టపడుచున్నారా?

## 3. దానిని తీసుకొనిరమ్ము!



దేవుడు మిమ్ములను కట్లనుండి విడిపించుటకు ఇష్టపడుచున్నాడు కాబట్టి ఆయన మిమ్ములను తిరిగి తీసుకొనిరాగలడు.

దేవుడు మిమ్ము-లను తిరిగి తీసుకొనిరావాలని కోరుకొనుచున్నప్పుడు, మొదట మీరు పరిశుద్ధులుగా ఉండి ఆయన దగ్గరకు రావాలని ఆయన కోరుకొనడము లేదు. మీరు ఉన్న రీతిగానే ఆయన యొద్దకు రమ్ము, మీ సామాను, బాధ, నిరాశ, కోపము, మనో వైఫల్యము, ఓటమి మరియు ఒంటరితనము అను స్థితిలో ఉన్నప్పటికి అదే విధముగా ఆయన వద్దకు రమ్ము.

మీ ఇబ్బందులలో యేసుక్రీస్తు మిమ్ములను అర్థము చేసుకొనగలడు. ఆయన జీవితములోని తుది గడియలలో,

తరువాయి భాగము 8వ పేజిలో

RESIDENTIAL BIBLE COURSE
NEHEMIAH BIBLE COLLEGE, Chennai.

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE
REACHING NATIONS

మీడియమ్: తమిళ్

అసోసియేషన్ (ఎటిఎ) గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

సర్టిఫికేట్ ఇన్ మినిస్ట్రీ : ఒక సంవత్సరము
డిప్లమో ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR -** Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Hindi Service : 4.00 p.m. Sunday**
19. **Telugu Service : 5.00 p.m. Sunday**
20. **English & Hindi Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.00 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. 1st day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## యేసుక్రీస్తు!- అద్భుతములు చేయువాడు!

### ఒకడు నన్ను సేవించినయెడల, .......... నా తండ్రి అతని ఘనపరచును - యోహాను 12 : 26

అనేక సందర్భములలో దేవుడు నా ద్వారా గొప్ప కార్యములను చేశాడు. ప్రధాన కార్యాలయములు మరియు బయటి ప్రదేశములలో కూడ అద్భుతములు మరియు ఆశ్చర్యకార్యములు చేయడము ద్వార దేవుడు నన్ను ఘనపరచాడు. దీని ద్వార ఈ పరిచర్య యొక్క సువాసన ప్రపంచములోని అనేక భాగములకు వ్యాప్తిచెందినది. దేవుని నామము మహిమపరచబడునుగాక.

ఒకసారి నేను ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ మరియు బ్రిస్‌బేన్‌లలో పరిచర్యచేయుచుండగా, అనేకమంది మహిమగల దేవుని హస్తము వారిని తాకడమును అనుభవించారు.

నేను నివసించుచున్న ఇంటిలో నన్ను కలవడానికి ఒకరోజు ఆస్ట్రేలియన్ జంట వచ్చారు. వారు కన్నీళ్లు కారుస్తు, వివాహమై 13 సంవత్సరాలైనప్పటికి వారికి పిల్లలు లేరని చెప్పారు. సమాధానకరమైన మార్గములో విడాకులు తీసుకోవడానికి దరఖాస్తు చేసుకొనబోవుచున్నామని కూడ వారు నాకు చెప్పారు. దానికొరకు ప్రార్థించుమని వారు నన్ను అడిగారు ( వారి దేశములో విడాకులు సర్వసాధారణము).

నేను ఎంతో బాధపడ్డాను. కాబట్టి దేవుడు వారికి సంతానమును అనుగ్రహించునట్లు నేను మీ కొరకు ప్రార్థన చేయవచ్చునా అని అడిగాను. వారు నావైపు చూచి నవ్వి వారు నాతో చెప్పినదేమనగా మేము అనేక ప్రసిద్ధిగాంచిన వైద్యుల దగ్గరకు వెళ్లాము అయితే వారు ఏమియు చేయలేకపోయారు. వారు నన్ను ఏ విధముగా ప్రార్థన సంతానమును తీసుకొనివస్తుంది? అని ప్రశ్నించారు. కాబట్టి నేను వారితో కూర్చొని వారి విశ్వాస విషయము మరియు దాని ఫలితముల విషయమై మరియు దేవుని శక్తిని గురించి సలహాలను అనుగ్రహించాను. తరువాత నేను వారికొరకు ఆసక్తితో ప్రార్థన చేశాను.

దేవునికి స్తోత్రము! రెండు నెలల తరువాత నేను భారతదేశమునకు రావడానికి ఆస్ట్రేలియాను విడిచిపెట్టుచుంటిని. నేను విమానాశ్రయమునకు చేరుకున్నప్పుడు, భార్యభర్తలు నాకు ఒక పెద్ద బహుమతిని తీసుకొని రావడమును చూశాను. విమానాశ్రయములో 10 నిమిషాలు వారు ఏడ్చి విలపించటము చూచి నేను ఆశ్చర్యమునకు గురియయ్యాను. జనసమూహమంతయు చూచుచుండెను.

తుదకు భర్త నాతో చెప్పినదేమనగా- నా భార్య గర్భమును ధరించినది మరియు దీనిని వైద్యులు ఈ దినమే ధృవీకరించారు. వారు చాలా సంతోషభరితులై నా పరిచర్య కొరకు అనేక వస్త్రములు మరియు ఉపయోగకరమైన వస్తువులను బహుమతులుగా తీసుకొనివచ్చారు. దేవుడు వారికి కుమార్తెను అనుగ్రహించాడు మరియు ఇద్దరు కుమారులను అనుగ్రహించి వారిని ఆశీర్వదించాడు.



*God granted three children and blessed them.*

ప్రియమైన స్నేహితుడా, మీ జీవితములో కూడ దేవుడు అద్భుత కార్యము చేయుటకు సామర్థ్యము కలుగజేయగలడు. దేవుని యందు విశ్వాసముంచి విశ్వాసముతో ప్రార్థించుము. ఆయన మీ అక్కరలన్నిటిని తీర్చును.

ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు, పిల్లలు లేని భార్యభర్తలకు పిల్లలను అనుగ్రహించుటకు సామర్థ్యము గలవాడు మరియు అనారోగ్యముతో ఉన్నవారిని స్వస్థపరచుట మరియు ఇతర ఆశీర్వాదములను అనుగ్రహించగలడు. ఆయన నిన్న నేడు మరియు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడు. దేవునికి మహిమ కలుగునుగాక!

*******

6వ పేజి తరువాయి భాగము

గుంపులు గుంపులుగా ప్రజలు ఆయన చుట్టు ఉన్నప్పటికి, ఆయన గెత్సెమనే తోటలో అధికమైన ఒంటరితనమును అనుభవించాడు. మీరు సంపద, ప్రభావము మరియు గౌరవము కలిగియుండవచ్చును, అయినప్పటికి ఒంటరితనముతో పెనుగులాడుచు ఉండవచ్చును. ఒంటరితనము యొక్క లోతులను దేవుడు గ్రహించగలడు, ఆయన ఆదాము ఒంటరిగా ఉండుట మంచిది కాదని అతనికి ఉపశమనముగా హవ్వను కలుగజేశాడు. అయినప్పటికి, మనలో అనేకులు ఒంటరితనము మరియు బద్ధలై-పోవుట అను వర్ణించలేని బాధలతో పోరాడుచున్నాము.

దేవుడు మిమ్ములను వెదకుచున్నాడు, ఆయన మిమ్ములను కట్లనుండి విప్పి తన దగ్గరకు తీసుకొని రావాలని కోరుకొనుచున్నాడు.

మీరు విరుగగొట్టబడి, అవమానించబడి, ఓడించబడివుండవచ్చును, అయితే దేవుడు మిమ్ము-లను ఈ రోజు విడిపించాలని కోరుకొనుచున్నాడు.

విరిగిన హృదయముగలవారికి యెహోవా ఆసన్నుడు నలిగిన మనస్సు గలవారిని ఆయన రక్షించును ( కీర్తనలు 34 : 18).

*******

6వ పేజీ తరువాయి భాగము...



- గుండె చెదరిన వారిని ఆయన బాగుచేయువాడు వారి గాయములు కట్టువాడు- కీర్తనలు 147 : 3.
- మహాఘనుడును మహొన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు నేను మహొన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుటకును వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించుచున్నాను.

యెషయా 57 : 15.

విరగబడుట అనేది నూతనమైనదానిని దేవుడు తీసుకొనివచ్చుటకు ముందస్తు అవసరమైయున్నది.

మీరు పాపముతో, చెడు అలవాట్లు, రోగము, ఆర్థిక ఇబ్బందులు, తరతరాల శాపములు, లేక సంప్రదాయములు, అయితే దేవుడు మిమ్ములను విప్పుటకు కోరుకొనుచున్నాడు ఏలయనగా ఆయన మిమ్ములను ప్రేమించుచున్నాడు మరియు మిమ్ములను తిరిగి తన దగ్గరకు తీసుకొని రావాలనుకొనుచున్నాడు. దేవునికి దూరముగా మీరు చాలా దూరము పరుగెత్తుచున్నట్లుగా మీరు భావించుచున్నట్లయితే, జ్ఞాపకముంచుకొనుము, ఆయన సెలవిచ్చునదేమనగా, మీరు తిరిగి తన దగ్గరకు రావాలని కోరుకొనుచున్నాడు. కాబట్టి మీరు ఆయన యొద్దకు తిరిగి వస్తారా?

దేవుడు మీ గతమును గురించి పట్టించుకొనడు. రాహాబు, మత్తయి, జక్కయ్య అను మొదలగువారు కష్టముతో కూడిన గతమును



కలిగియుండిరి, అయితే వారి గతము వారి ప్రస్తుతకాలమును లేక భవిష్యత్తును నిర్ణయించలేదు. దేవుడు మిమ్ములను కోరుకొనుచున్నాడు! దేవుడు మిమ్ములను కట్లనుండి విప్పుటకు కోరుకొనుచున్నారా?

అనేకులు రెండు దారులు కలిసేచోట నిలువబడియున్నారు, ఆయనకు మిమ్మును మీరు సమర్పించుకొనుటకు మీ మనస్సులను సిద్ధపరచుకొనుము.

మీరు ఆయనకు సమర్పించుకొనుటకు తిరస్కరించినట్లయితే, దేవుడు మీరు వెళ్లుటకు అనుమతించును, అయితే మీరు దాని ఫలితములను అనుభవించవలసి వస్తుంది.

ప్రభువుకు మీరు కావాలి అని జ్ఞాపకము ఉంచుకొనుము!

*******

### కీర్తన 103 : 21-22

యెహోవా సైన్యములారా, ఆయన చిత్తము నెరవేర్చు ఆయన పరిచారకులారా, మీరందరు ఆయనను సన్నుతించుడి

యెహోవా ఏలుచుండు స్థలములన్నిటిలో నున్న ఆయన సర్వ కార్యములారా, ఆయనను స్తుతించుడి. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము. నిలువబడుదుముగాక.


# WANTED

NEHEMIAH BIBLE COLLEGE
of ECHO OF HIS CALL, Chennai

* HINDI LANGUAGE *

**DEAN (Residential):**

Hindi Theologian with M.Div. / M.Th. Degree & experience. Boarding, Lodging and Salary will be paid. We also need deserving Hindi students.

Eligible candidates may send bio--data to:

E.mail: sam@echoofhiscall.org
WhatsApp: (+91) 98412 71858



# ST. PAUL'S MATRICULATION SCHOOL,

Medavakkam, Chennai - 100.

An *Echo of His Call* Institution

- EXPERIENCED TEACHERS
- BEST COACHING
- PLAY WAY METHOD
- LOT OF PLAY MATERIALS
- DRAWING & PAINTING
- SONGS, DANCES & CULTURAL ACTIVITIES
- SPOKEN ENGLISH
- NORMAL FEES STRUCTURE
- AIR-CONDITIONED CLASS ROOMS

ADMISSIONS OPEN!
PRE.K.G. TO X STD

ENROL NOW!

Visit School office to apply / contact us: Ph. 963 963 1295,044 - 2278 0574



చదువరులారా, శ్రద్ధతో గమనించండి!
పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క జీవితచరిత్ర!

మేము పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ యొక్క జీవితచరిత్రను పుస్తక రూపములో ప్రచురించు కార్యమును పూర్తిచేయు చివరిదశలలో ఉన్నాము. మేము మీ సాక్ష్యములను కోరుకొనుచున్నాము, అవి పది వరుసలు మాత్రమే ఉండాలి మరియు అవి అతని పరిచర్య ద్వారా దేవుడు మీ ఆత్మీయ అభివృద్ధిలో ఏ విధముగా సహాయము చేశాడో తెలియజేసేవిగా ఉండాలి. అదనముగా, జీవితచరిత్రలో మీ చిత్రమును ఉంచుటకుగాను మీరు మాకు దానిని పంపించినట్లయితే మేము ఎంతగానో సంతోషించువారమైయున్నాము.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

**దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము**

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

(This Account is for Tax Exemption for Indians only )
Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/24-26
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th JUNE, 2024
If un-delivered please return to:
**ECHO OF HIS CALL (TELUGU)**
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**